సుల్తాన్ ఉల్ ఉలూమ్ కాలేజిలో యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో మాట్లాడుతున్న హెచ్‌న్యూ డిప్యూటీ కమిషనర్ వైవీఎస్ సుధీంద్ర

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

హెచ్‌న్యూ విభాగం డిప్యూటీ కమిషనర్ సుధీంద్ర

సిటీబ్యూరో, జూన్ 24(నమస్తే తెలంగాణ): బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ కళాశాలలో మంగళవారం హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం (హెచ్‌న్యూ) ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి హాజరైన టాస్క్‌ఫోర్స్, హెచ్‌న్యూ విభాగం డిప్యూటీ కమిషనర్ వైవీఎస్ సుధీంద్ర మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రధానంగా డ్రగ్ రహితంగా జీవనాన్ని అలవర్చుకోవాలని, దీంతో భవిష్యత్ అద్భుతంగా ఉంటుందని, విద్యార్థులు డ్రగ్స్ పట్ల ఆకర్షితులయ్యే అవకాశమున్నందున జాగ్రత్తగా ఉంటూ అలాంటి వాటికి దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.అనుపమ, హెచ్‌న్యూ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

THE OSMANIA UNIVERSITY TEACHERS COOPERATIVE HOUSING SOCIETY LIMITED

Regd. No. TAB 134/1976, Arts College, O.U.Campus, Hyderabad District

ELECTION NOTICE

Under Rule 22 (BA) (vii) of the TCS Rules, 1964 All the members of The Osmania University Teachers Cooperative Housing Society Limited Regd. No. TAB 134/1976, O.U. Campus, Hyderabad District Election to the Managing Committee of the society authorized vide proceedings Rc.No. 5031/HYD/SCEA/2025, Dated 18-06-2025 which is to be held on **07-07-2025** and the detailed Election Schedule is shown below

DETAILED PROGRAMME

Date	Time	Programme	Place
28.06.2025, 30.06.2025 and 01.07.2025	From 11.00 AM to 3.00 PM	Filling of Nomination for the post of Managing Committee Mambers	The Osmania University Teachers Cooperative Housing Society Limited Regd. No. TAB 134/1976, C/o O.U ECCS Ltd., Hyderabad, Arts College, O.U Campus, Hyderabad District
02.07.2025	From 11.00 AM onwards	Scrutiny of Nominations and publications of valid list of Nominations	
03.07.2025	11.00 AM to 5.00 PM 5.30 PM Onwards	Withdrawal of Nominations Publication of Final List of Nominations	
07.07.2025	From 9.00 AM to 3.00 PM	POLLING	
07.07.2025	After Polling	Counting of votes and declaration of results	

The Nomination forms may be obtained from the Election Officer or the person authorized by him on writen requisition on **28-06-2025 from 11.00 AM to 3.00 PM**

For further details contact - Cell No. 9985451524.

Place : Hyderabad **Sd/- G.Uma Devi,**

Date: 24-06-2025 **Assistant Registrar/ Election Officer**

Note: The members are requested to bring Photo Identity cards issued by the Society or other proof of Photo Identity for the purpose of identification at the Polling Station

కన్నబిడ్డలే కాలయములై..!

- ప్రేమ మోజులోపడి తల్లులను చంపేస్తున్నారు
- ప్రియుడితో కలిసి ఘాతుకానికి పాల్పడుతున్నారు..
- ఇంటర్‌నెట్ ప్రభావంతో కిరాతంగా మారుతున్నారు..
- వయస్సుతో తేడా లేకుండా క్రిమినల్స్‌గా మారుతున్న కొందరు కూతుళ్లు

సిటీబ్యూరో, జూన్ 24(నమస్తే తెలంగాణ): కన్నవాళ్లే కాలయములవుతున్నారు.. ప్రేమకు అడ్డొస్తున్నారని కన్న తల్లులనే కాటేస్తున్నారు.. ప్రేమ మోజులో పడి తల్లిని చంపేంత కాఠిన్యాన్ని నింపుకుంటూ..తమ ప్రియుడితో కలిసి హత్యలు చేస్తున్నారు. ఇందులో మైనర్లు, యువకులు, వయస్సు మళ్లిన వారు సైతం ఉండడం ఆందోళన కల్గిస్తోంది. ఇలాంటి వారు హత్యలు చేసేందుకు ఇంటర్‌నెట్‌లో యూట్యూబ్‌ను ఆశ్రయిస్తున్నారు. జీడిమెట్లలో ప్రేమకు అడ్డొస్తుందని బాలిక, తన ప్రియుడు, అతని సోదరుడితో కలిసి కన్న తల్లిని కడతేర్చిన దిగ్భ్రాంతికర ఘటనతో సమాజం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. నవ మోసాలు మోసి పెంచిన కన్నపిల్లలే.. తమ ప్రేమ కోసం.. తల్లులపై కత్తి దూస్తున్నారు. పాఠాలు నేర్చుకోవల్సిన వయస్సులో ఇంటర్‌నెట్‌కు బానిసై చెడు అలవాట్లకు గురవుతూ విచక్షణ కోల్పోతూ కన్న తల్లులను కత్తులతో పొడిచేస్తున్న ఘటనలు ఆందోళన కల్గిస్తున్నాయి. ప్రేమ వ్యవహారాలు చాలావరకు సోషల్‌మీడియా వేదికగా ప్రారంభమవుతున్నాయి. అదే సోషల్‌మీడియా వ్యాయమోహంలో పడుతూ కొందరు పిల్లలు మొండిగా మారుతూ హత్యల వరకు వెళ్తున్నారు.

తల్లులను హతమార్చిన కొన్ని ఘటనలు..

- జీడిమెట్లలో పదో తరగతి చదువుతున్న బాలిక.. తన ప్రియుడు, అతని సోదరుడితో కలిసి కన్న తల్లి అంజలిని కిరాతంగా చంపేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం అయిన నల్గొండకు చెందిన శివ(19)తో ప్రేమలో పడింది. దానికి తల్లి నిరాకరించడంతో ఆమెను అడ్డు తొలగించుకోవడానికి ఫ్లాన్ చేశారు. ఇందులో భాగంగా బాలిక, ఆమె ప్రియుడు శివ, అతని సోదరుడు(మైనర్)తో కలిసి అంజలి గొంతు కోసి హత్య చేసిన ఘటన నేడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది.
- లాలాగూడలో నివాసముండే సుశీలకు ముగ్గురు కుమార్తెలు జ్ఞానేశ్వరి, లక్ష్మి, ఉమామహేశ్వరి, ఒక కొడుకు శివ. ఇందులో ఎవరికీ వివాహం కాలేదు. కొడుకు ఆమెరికాలో ఉంటున్నాడు. సుశీల భర్త మృతి చెందడంతో కారుణ్య నియామకం కింద ఆమె కూతురు లక్ష్మి(40)కి రైల్వేలో సహాయకురాలిగా ఉద్యోగం వచ్చింది. వీళ్లంతా కొన్నాళ్ల క్రితం వరకు లాలాగూడలో నివాసముంటుండగానే జవహర్‌నగర్‌లో ఒక ఇంటిని కొనుగోలు చేశారు. ఈ క్రమంలోనే తల్లి సుశీల, ఉమామహేశ్వరి జవహర్‌నగర్‌లో ఇంట్లో ఉంటుండగా జ్ఞానేశ్వరి, లక్ష్మి లాలాగూడలో ఉంటున్నారు. ఇదిలాఉండగా లాలాగూడలో ఉంటున్న సమయంలో యూపీకి చెందిన మేస్త్రీ పనిచేసే అరవింద్‌కుమార్‌తో ఆ కుటుంబానికి పరిచయం ఏర్పడింది. అతనికి వివాహం అయి, ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. ఇంటికి తరుచుగా వచ్చే అరవింద్‌కుమార్‌తో లక్ష్మి ప్రేమలో పడింది. ఇద్దరి మధ్య వాహేతర సంబంధం కొనసాగుతుందనే అనుమానంతో తల్లి సుశీల, సోదరి జ్ఞానేశ్వరి పలుమార్లు వారించింది. ఈ విషయంలో ఇంట్లో గొడవలు కూడా జరిగాయి. తన ప్రేమకు సోదరి, తల్లి అడ్డొస్తోందని ఆ ఇద్దరిని హతమార్చాలని లక్ష్మి, అరవింద్ స్కెచ్ వేశారు. ఇందులో భాగంగా ఈ ఏడాది మార్చి 1న లాలాగూడ ఇంట్లో ఒంటరిగా ఉన్న జ్ఞానేశ్వరిని హత్య చేసి మూటగట్టి రైల్వే క్వార్టర్స్‌లోని ఒక సంప్‌లో పడేశారు. ఆ తరువాత జవహర్‌నగర్‌లో నివాసముండే సుశీల వద్దకు వెళ్లారు. దోపిడీ దొంగలు వచ్చి దోపిడీ చేసినట్లు అక్కడ సీన్ క్రియేట్ చేసి, సుశీలను హత్య చేసి ఆమె ఇంట్లో నగలు, నగదుతో దొంగిలించి పరారయ్యారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు సుశీల హత్య కేసు దర్యాప్తులో కూతురు లక్ష్మి, తన ప్రియుడు అరవింద్‌తో కలిసి ఫ్లాన్ చేసినట్లు వెల్లడయ్యింది. విచారణలో సోదరిని కూడా హత్య చేసినట్లు తేలింది. యూట్యూబ్‌లో చూసి ఈ జంట హత్యలకు ప్రేమికులు ఫ్లాన్ చేసినట్లు విచారణలో వెల్లడయ్యింది.
- హయత్‌నగర్‌లో నివాసముండే రామన్నపేటకు చెందిన శ్రీనివాస్ రెడ్డి, రజిత కూతురు కీర్తి డిగ్రీ రెండో సంవత్సరం చదువుతూ తప్పుటడుగులు వేసింది. ఒక తప్పు చేసి, దాన్ని కప్పి పుచ్చుకోవడానికి మరో తప్పు చేస్తూ తల్లి అడ్డుగా ఉందని ఆమెను ప్రియుడితో కలిసి హత్య చేసింది. ఈ ఘటన 2019లో సంచలనం సృష్టించింది. బీటెక్ చేసిన బాల్‌రెడ్డి, కీర్తి మైనర్‌గా ఉన్నప్పటి నుంచి ప్రేమలో పడ్డారు. ఆమెకు అబార్షన్ కూడా చేయించాడు. ఇందుకు పక్కింట్లో ఉండే శశికుమార్ సహాయం చేశాడు. ఆ తర్వాత శశికుమార్.. ఆమెను బ్లాక్‌మెయిల్ చేసి లోబర్చుకున్నాడు. దాంతో పాటు డబ్బులు కూడా డిమాండ్ చేశాడు. చిట్టీలు వేసే తల్లివద్ద డబ్బులుంటాయని ఆమెను హత్య చేసి డబ్బులు తీసుకోవాలని ప్రియుడితో కలిసి ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా తల్లి రజితను హత్య చేశారు. ఆ తరువాత కుటుంబ సభ్యులకు పొంతన లేని సమాధానాలు చెప్పింది. చివరకు పోలీసుల విచారణలో తల్లిని హత్య చేసింది తానేనని ఒప్పుకుంది. దీంతో కీర్తితో పాటు ఆమె ప్రియుడు, మరొకరిని పోలీసులు అరెస్ట్ చేశారు.

పని చేయకుండానే బిల్లు కొట్టేశారు!!

(మొదటిపేజీ తరువాయి)

నమోదు చేశారని ఆరోపించారు. అధికారులు, కాంట్రాక్టర్ కలిసి డబ్బులు కాజేసేందుకు పథకం పన్నారని ఆరోపించారు. అధికారులు కాంట్రాక్టర్లు కలిసి డివిజన్ పరిధిలో చేస్తున్న అవినీతిపై గ్రేటర్ కమిషనర్‌కు, విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.

బాధ్యులపై చర్యలు తీసుకోండి ..

డివిజన్ పరిధిలో జరిగిన అన్ని పనులపై సమగ్ర విచారణ జరిపించాలని, అవినీతికి పాల్పడ్డ అధికారులను కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా కార్పొరేటర్ జంగం శ్వేత, బీజేపీ నాయకులు మధుకర్ రెడ్డి, వీరేంద్రబాబు, అమర్నాథ్ రెడ్డిలతో కలిసి ఫిర్యాదు చేశారు. అవినీతికి పాల్పడ్డ అధికారులు, కాంట్రాక్టర్ పై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ డిమాండ్ చేశారు. డివిజన్‌లో జరిగిన అన్ని పనులపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో కమిషనర్ కర్ణన్ పర్యటించి పనులను పరిశీలించాలని కోరారు.

1,130 సెల్‌ఫోన్లు రికవరీ

బాధితులకు అప్పగించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జూన్ 24 (నమస్తే తెలంగాణ): ఇటీవల మొబైల్ ఫోన్లు చోరీకి గురికావడం, మిస్సింగ్ కావడం ఎక్కువగా జరుగుతుందని, సెల్‌ఫోన్ యజమానులు జాగ్రత్తగా ఉండాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. రాచకొండ పరిధిలో చోరీ, మిస్సింగ్‌కు గురైన 1,130 ఫోన్లను రికవరీ చేసి, ఆయా ఫోన్‌ల యజమానులకు అప్పగించారు. ఈ సందర్భంగా మంగళవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ.. సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ(సీఈఐఆర్) ద్వారా పోయిన ఫోన్లను గుర్తించి, వాటిని రికవరీ చేసినట్లు తెలిపారు. ఎల్బీనగర్, మల్కాజిగిరి, భువనగిరి సీసీఎస్ పోలీసులు ఐటీ సెల్ సహకారంతో ఈ ఫోన్లను రికవరీ చేసినట్లు సీపీ తెలిపారు. రెండు నెలల వ్యవధిలో రూ.3.5 కోట్ల విలువైన 1130 మొబైల్ ఫోన్లను ప్రత్యేక బృందాలు రికవరీ చేశాయన్నారు. ఆయా సెల్‌ఫోన్ల యజమానులకు సీపీ ఫోన్లను అప్పగించి.. రాచకొండ పోలీసుల పని తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఈ సందర్భంగా పోయిన ఫోన్లు తమ చేతికి అందడంతో సెల్‌ఫోన్ యజమానులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో క్రైమ్స్ డీసీపీ వి.అరవింద్‌బాబు, ఏసీపీ కరుణసాగర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కూతురుతో అసభ్యకంగా ప్రవర్తన..

నిందితుడిపై పోక్సో కేసు

బొల్లారం, జూన్ 24: మద్యానికి బానిసై కూతురు (మైనర్) పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న వ్యక్తిపై బొల్లారం పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. సీఐ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. బొల్లారం కంటోన్మెంట్ క్వార్టర్స్ లో నివాసముండే బాల నాగరాజు(40), లక్ష్మి దంపతులు. నాగరాజు వృత్తి రిత్యా పెయింటర్. గత కొన్ని రోజులుగా నాగరాజు అతిగా మద్యం సేవించి వచ్చి భార్య, కుమార్తెను అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతూ కొడుతున్నాడు. ఈనెల 22న అతిగా మద్యం సేవించి కుమార్తెను దుర్భాషలాడుతూ అసభ్యకరంగా తాకాడు. దీంతో భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

ఆడుకుంటూ వెళ్లి బావిలో పడి..

ప్రిన్స్(ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 24: ఓ బాలుడు ఆడుకుంటూ వెళ్లి నీటిబావిలో పడిపోయాడు. బావిలో గాలింపు చర్యలు చేపట్టినా బాలుడి ఆచూకీ లభించలేదు. ఈ సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన చంద్రకుమార్ .. భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, లక్ష్మీ గూడ రాజీవ్‌గృహకల్పలో ఉంటున్నారు. వీరి కోడుకు ప్రిన్స్(5) మంగళవారం మధ్యాహ్నం ఇంటి వద్ద ఆడుకుంటూ.. తోటి స్నేహితులతో కలిసి పక్కనే ఉన్న నీటి బావి వద్దకు వెళ్లి.. బావిలో పడిపోయాడు. స్నేహితులు ఆ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు బావి వద్దకు వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్, మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నరేందర్‌లు హైడ్రా, ఎన్‌డీఆర్‌ఎఫ్, అగ్ని మాపక సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రైనా బాలుడి ఆచూకీ లభించలేదు. బుధవారం ఉదయం తిరిగి గాలింపు చర్యలు ప్రారంభిస్తామని పోలీసులు తెలిపారు.

టెండర్లలో గోల్‌మాల్

(మొదటిపేజీ తరువాయి)

కమిషనర్, డీఈకి తెలియకుండా టెండర్లు తీయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న వాళ్లే అర్ధరాత్రి టెండర్లు తీస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. టెండర్లు అన్ని ఈ ఈ సమక్షంలో తీయవలసి ఉంటుందని తెలిపారు.

ఒకరిపై ఒకరు ఆరోపణలు..

మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్టర్లు రెండు వర్గాలుగా విడిపోయారు. అత్యవసర విషయంలో అడ్వాన్సుగా పనులు చేసిన వాటిని తెలుసుకొని టెండర్ వేసి కమీషన్లు తీసుకుంటున్నారని కాంట్రాక్టుల అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి ఆరోపించారు. శేఖర్ రెడ్డి, రంగారెడ్డి, దామోదర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, తదితరులు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్టర్లు ధర్నా చేయడం పై తప్పు పట్టారు. తమకు వ్యతిరేకంగా మాట్లాడే కాంట్రాక్టర్లు అంత అధికారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విజయ్ కుమార్, పట్నం శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు ఆరోపిస్తున్నారు. దీంతో కాంట్రాక్టర్ల మధ్య విభేదాలు తారా స్థాయికి చేరాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. మున్సిపల్ ఆఫీసులో అయోమయం నెలకొన్నది కొంతమంది కాంట్రాక్టర్లు టెండర్ల విషయంలో వివరణ ఇవ్వాలని కమిషనర్ సరస్వతి, డీఈ వెంకన్నతో మాట్లాడారు. ఇరువు వర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలించలేదు. కమిషర్ మాట్లాడుతూ టెండర్ ప్రక్రియ పారదర్శకంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చాలామంది కాంట్రాక్టర్లు టెండర్ వచ్చిన తర్వాత సక్రమంగా పనులు చేయడం లేదన్నారు. ఆన్‌లైన్‌ల టెండర్‌లో ఎవరికి వస్తే వారికే ఇస్తామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

జ్యోతిష్యం

★మీ ఇంట్లో ఏవైనా సమస్యలా? వెంటనే మాతాజీని కలవండి... లేదా సంప్రదించండి... 100% మీ సమస్యలు పరిష్కరింపబడతాయి... నమ్మకంతో రండి. మా సర్వీసెస్: ప్రేమవివాదాలు, భార్యాభర్తల వివాదాలు, అత్తాకోడళ్ల గొడవలు, వ్యాపార సంబంధిత గొడవలు లేక నష్టాలు, భూవివాదాలు, కోర్టుకేసులు, శత్రువులచే నష్టపోవడం లేదా ప్రయోగం చేయబడటంవల్ల బాధపడుతున్నారా? చేతబడి ప్రభావంవల్ల మీకు నష్టం కలుగుతుందా? ఇలాంటి ఎన్నో సమస్యలకు మా వద్ద పరిష్కారం దొరుకుతుంది (శాశ్వత నిర్మూలన). 9493752059, 7396481861.
NT-325342

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-325347

OLD AGE HOME

★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & బీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552.
NT-342986

సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం

★సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం: వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గంటలు నర్సులు, ఆయాలతో హోం & హోంనర్సింగ్. Peerzadiguda, Uppal. శర్మ: 7901456214.
NT-325272

PLOT FOR SALE

★శ్రీశైలం హైవేలో RRR దగ్గరలో DTCPలో ప్లాట్లు ఇప్పుడు 8,000/- రూపాయలుగల గజం ప్లాట్లు కేవలం 4,000/- రూపాయలకు ఇవ్వబడును. Ph: 9177619716.
NT-343067

★ఈ ఆఫర్ మిస్ అవ్వకండి. కేవలం 5,000/- రూపాయలు గజం కిసారా మరియు బీబీనగర్ HMDA బౌండరి లిమిట్స్‌లో 100 Sq.yds. only 5 Lacks. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 7995403363.
NT-343090

★Shadnagar, Balanagar Farm Villa Plots 7.5 Lacs Plot with Reg., 1Yr. EMI, Club House, Fruit Plantation, 2 Km from NH-44, Existing Village, Studio Gated Comm. 9177385251.
NT-342998

HMDA PLOTS

★FOXCONN ESTATES @ ఎలిమినేడు, సాగర్ హైవే, Near CVR కాలేజ్ (Aerospace SEZ) Future City, 100 Ft. రోడ్‌లో HMDA & RERA అప్రూవ్డ్ ప్లాట్లు. 8464919899.
NT-350687

HOUSE FOR RENT

★3BHK East Facing Independent House with Car Parking, Commercial & Residential purpose @ Kowkoor, Nr. Yapral, Secunderabad, Alwal Municipality. Ph: 9848992587.
NT-342990

HOUSE FOR SALE

★168 Sq.yds G+1, W/F Indipendent House, Ananthaveni Nagar, Cricket Ground, Vanasthalipuram. Ph: 9849401891/ 9700515521 / +1 704-615-9893.
NT-343086

SCRAP FOR SALE

★Tenders are invited from the parties who are granted Registration by Pollution Control Board for lifting the Scrap (Cut Belts, Nitrile Flash, Polyester Cord, Scorched Compound, Damaged Oil Seals, Moulded Rubber Products, MS Plastic Barrels, Plastic Carbouys, Polythene Waste, Oil, MS Scrap, Wood, Kachara Scrap & Other Misc.) on Daily basis. Interested parties may Contact the undersigned for inspection. Last date of submission 28-06-2025. Contact: Manager (Materials), J.K. Fenner (India) Limited, 4 & 22, IDA, Phase IV, Patancheru-502 319, Phone: 08455242636, 9908153792.
NT-Par

WANTED

★Male, Female Nurses, Ot Technicians, Receptionist, DMO BAMS BHMS, Gynecologist, Ayah, Driver's, Sreedhar Kidney Centre, Hyd, 9032128645, 9848030473, 9000031893
NT-344553

WANTED TEACHERS

★Esther Grammar School, Tolichowki, Surya Nagar Colony. Inviting Applications for Pre-Primary, Primary & High School. Freshers & Experienced can Walk in directly. Ph: 8143267934.
NT-343110

CHANGE OF NAME

★I, R.SHIVA, S/o. R.Ramulu, R/o. 4-38/C, Serlingampally, Hyd., TG, have Changed My Name as REVELLE NAGARAJU for all future purpose.
NT-344556

★I, SURAVARAPU VASU KRISHNA, S/o. Suravarapu Gopal Rao, R/o. B2-505, Indu Aranya Pallavi, Bandlaguda, Nagole, Tatti Annaram, K.V. Ranga Reddy, Telangana-500 068, have Changed My Son Name from SURAVARAPU SAI ADARSH to SURAVARAPU SAI ADHESH.
NT-344506

★I am SUMALATHA CHEBROLU, W/o. Nageswararao Chebrolu, Residence at Flat No. 508B, Sri Lakshmi Grand, Nizampet, Hyderabad since 15 yrs. I intend to Change My Original Name from SUMALATHA CHEBROLU to SUMALATHA VELUGOTI.
NT-11590

★I, K.USHA, W/o. K.Narayana, R/o. H.No. 3-176, Guttamedi Thanda, Venkatapur, Mahabubnagar, T.G-509 001, have Changed My Name from USHA KATRAVATH to K.USHA, vide Affidavit Dt: 24-6-2025 before Sec-bad Court.
NT-347063

CHANGE OF NAME

★I, PAYYALA VIJAYA, W/o. Srinivas Kumar, Plot No. 117, Sailok Colony, Jammigadda, Kapra, Medchal-Malkajgiri, T.S. I have Changed My Name PEYYALA DURGA for all purposes for all future purposes.
NT-00920

★I, SULTHANPUR RAGHAVENDER, S/o. S.Venkataiah, R/o. H.No. 9-45/12, Plot No. 12, Balaji Nagar Colony, Beeramguda, Ameenpur, Ameenpur, Sangareddy, Telangana-502 032. In My Passport my Surname is incorrectly mentioned as SULTHANPURAM. My correct Surname is SULTHANPUR as per Aadhar.
NT-347064

★I, SULTHANPUR SRAVANI, C/o. Sulthanpur Raghavender, R/o. H.No. 9-45/12, Plot No. 12, Balaji Nagar Colony, Beeramguda, Ameenpur, Ameenpur, Sangareddy, Telangana-502 032. In My Spouse Passport my Surname incorrectly mentioned as SULTHANPURAM. My correct Surname is SULTHANPUR as per Aadhar & my Pasport.
NT-347064

★I, SULTHANPUR VENKATAIAH, S/o. S.Yellaiah R/o. 4-53, Kistapur, Kistapur, Kistapur, K.V. Rangareddy, Telangana-501 501. In My Sons Passport my Surname incorrectly mentioned as SULTHANPURAM. My correct Surname is SULTHANPUR as per Aadhar.
NT-347064

★I, SULTHANPUR MANEMMA. W/o. Sulthanpur Venkataiah, R/o. 4-53 Kistapur, Kistapur, VTC: Kishtapur, PO: Kistapur, Sub District: Doma, District: Vikarabad, State: Telangana, Pin Code: 501 501. In My Sons Passport my Surname incorrectly mentioned as SULTHANPURAM. My correct Surname is SULTHANPUR as per Aadhar.
NT-347064

★I, NAGARJUNA JANGA CHARY, S/o. Nagarjuna Janardhan Chary, R/o. H.No. 2-121, Batasingaram, Abdullapurmet, K.V. Rangareddy, T.G. My Son Birth Certificate my Wife Name was wrongly mentioned as NAGARJUNA ABHIVANTH CHARY, S/o. Nagarjuna Lahari (Mother). Shall henceforth be known as NAGARJUNA ABHIVANTH CHARY, S/o. Nagarjuna Bhavya (Mother).
NT-344507

LOST

★I, SAMA SHASHIDHAR REDDY, S/o. Sama Sai Reddy, R/o. Plot No. 57, Suryateja Colony, Road-2, Anmagal, Hayathnagar, Ranga Reddy Dist., Telangana. Lost My Passport No. S1089364, while travelling from Home to Hayathnagar on 18/6/2025. If anybody found, please Contact: 9010008222.
NT-Jella

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఆ కుటుంబంలో ఖాకీ చిచ్చు..!

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తి కాబట్టి అతనిపై చర్యలు తీసుకోవడం లేదని బాధితుడు వాపోయాడు.

పాతబస్తీలోని ఒక మాస్‌ఏరియాలో బాధితుడు కొన్ని సంవత్సరాలుగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడు. గతంలో బాధితుడి షాప్ ఉన్న ఏరియా పీఎస్‌లో పనిచేసి ప్రస్తుతం సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్.. ఆ బెల్ట్ షాపు నిర్వాహకుడిని బెదిరిస్తూ.. అతని భార్యపై కన్నేశాడు. ఆమెను లొంగదీసుకోవడం కోసం ఆ షాపుపై పలుమార్లు దాడులు చేసి.. వారిపై కేసులు పెట్టించి బెదిరించాడు. తరువాత తరచుగా ఆమెతో చనువు పెంచుకుని బెల్ట్‌షాపులో ఏది దొరికినా కేసులు పెట్టొద్దంటే నువ్వు కావాలి.. అంటూ ఆమెను బెదిరించి లొంగదీసుకున్నాడు. ఆ తర్వాత సంబంధం కొనసాగిస్తూనే అదే ఏరియాలో అక్రమ దందాలు చేసేవారి ఇళ్లల్లో కూడా చిచ్చు పెట్టే ప్రయత్నం చేశాడు. ఒకట్రెండు చోట్ల ఆ కానిస్టేబుల్‌కు చుక్కెదురైనా.. బెల్ట్‌షాప్ నిర్వాహకుడి భార్య మాత్రం అతని ట్రాప్‌లో పడిపోయింది. ఈ వ్యవహారమంతా తెలిసిన భర్త.. తన భార్యతో గొడవపడ్డాడు. ఒకానొక సందర్భంలో ఆ కానిస్టేబుల్‌పై దాడి కూడా చేసి ఇంటివైపుకు రావద్దంటూ వెళ్లగొట్టాడు. ఇలా అయితే తమ వ్యవహారం కొనసాగదని ఆలోచించిన కానిస్టేబుల్.. బాధితుడిని అతని భార్య టార్గెట్ చేసేలా రెచ్చగొట్టాడు. బెల్ట్‌షాప్ నిర్వాహకుడు ఇంట్లో లేని సమయంలో కానిస్టేబుల్ నేరుగా వారి ఇంటికి వచ్చిపోతుండడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే ఇంటిపై పోలీసులతో దాడులు చేయించి డీవీఆర్ కూడా తీసుకుపోయాడని బాధితుడు వాపోయాడు. అయితే ఈ వ్యవహారమంతా బాగాలేదంటూ గతంలో తమ పరిధికి సంబంధించిన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కానిస